క్లుప్తంగా

సెంట్రర్ లైటింగ్ ఏర్పాటు పనుల పరిశీలన


పనులను పరిశీలిస్తున్న జిందం చక్రపాణి

సిరిసిల్లఅర్బన్: సిరిసిల్ల రెండో బైపాస్ రోడ్డులో రగుడు జంక్షన్ నుంచి వెంకటాపూర్ వరకు నూతనంగా ఏర్పాటు చేస్తున్న సెంట్రల్ లైటింగ్ పనులను ఆదివారం బీఆర్ఎస్ పట్టణాధ్యక్షుడు జిందం చక్రపాణి పరిశీలించారు. పనులు త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. ఆయన వెంట కౌన్సిలర్ అన్నారపు శ్రీనివాస్, నాయకుడు పోచవేణి ఎల్లయ్య పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్ పోటీలకు ఎంపిక


జాషువాను అభినందిస్తున్న ఎస్సై అంజనేయులు

కోనరావుపేట: రాష్ట్రస్థాయిలో జరుగనున్న అథ్లెటిక్స్ పోటీలకు కోనరావుపేటకు చెందిన యువకుడు ఎంపికయ్యాడు. రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలో అథ్లెటిక్స్ పోటీలు జరిగాయి. 400 మీటర్ల పరుగులో బొల్లె జాషువా విజయం సాధించి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యాడు. కరీంనగర్ రీజినల్ స్పోర్ట్స్ స్కూల్ మైదానంలో జరిగే రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొననున్నట్లు తెలిపారు. జాషువాను ఎస్సై ఆంజనేయులు, కిక్‌బాక్సింగ్ జిల్లా అధ్యక్షుడు అక్కెనపల్లి వినోద్‌కుమార్, సర్పంచ్ పోకల రేఖ, తదితరులు అభినందించారు.

నేడు పంచాయతీ భవనం ప్రారంభం


లింగంపల్లి గ్రామ పంచాయతీ భవనం

వేములవాడరూరల్: నూతన గ్రామ పంచాయతీ నిర్మాణంలో ప్రభుత్వం జిల్లాలో ప్రత్యేకంగా మంజూరు చేసిన గ్రామ పంచాయతీలలో వేములవాడ రూరల్ మండలంలోని లింగంపల్లి గ్రామ పంచాయతీ భవనం అన్ని హంగులతో వంద శాతం పనులు పూర్తి కావడంతో నేడు ప్రారంభం కానున్నట్లు సర్పంచ్ సామ కవిత తెలిపారు. జిల్లాలోని దాదాపు 80 నూతన గ్రామ పంచాయతీలకు దాదాపు రూ.20 లక్షలతో ప్రభుత్వం నిర్మాణం చేపట్టేందుకు ఆరు నెలల క్రితం నిధులు మంజూరు చేసింది. కానీ ఇప్పటి వరకు ఏ గ్రామ పంచాయతీ కూడా పూర్తయిన దాఖలాలు లేవు. లింగంపల్లి గ్రామ పంచాయతీ అన్ని హంగులతో పూర్తి కావడంతో సోమవారం ప్రారంభిస్తున్నట్లు ఆమె తెలిపారు. ఈ ప్రారంభోత్సవానికి ఎమ్మెల్యే రమేశ్‌బాబుతో పాటు జెడ్పీటీసీ ఏశ వాణి, ఎంపీపీ బండ మల్లేశం, జిల్లా అధికారులు హాజరవుతున్నట్లు ఆమె తెలిపారు. ఈ కార్యక్రమానికి జిల్లా, మండల స్థాయి నాయకులందరూ హాజరు కావాలని ఆమె కోరారు.


గంభీరావుపేట: 108 రకాల నైవేద్యాలు సమర్పిస్తున్న మహిళలు

ప్రత్యేక పూజలు.. మహానైవేద్యాలు

గణేశ్ నవరాత్రి ఉత్సవాల సందర్భంగా జిల్లాలోని పలు వినాయక మండపాల్లో ఆదివారం ప్రత్యేక పూజలు, కుంకుమార్చనలు, అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు. గంభీరావుపేటలో ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో వినాయకునికి 108 రకాల మహానైవేద్యాలు సమర్పించారు. రెడ్డి సంఘం ఆధ్వర్యంలో గణపతి హోమం, కుంకుమ పూజ, అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు. పవర్‌లూమ్ టెక్స్‌టైల్ కార్పొరేషన్ చైర్మన్ గూడూరి ప్రవీణ్, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్య, డీసీసీ అధ్యక్షుడు ఆది శ్రీనివాస్, బీఆర్ఎస్ పట్టణాధ్యక్షుడు జిందం చక్రపాణి, బోల్లి రాంమోహన్ గణనాథుని దర్శించుకొని, ప్రత్యేక పూజలు నిర్వహించారు. జెడ్పీటీసీ చీటీ లక్ష్మణ్‌రావు, ఎంపీపీ పిల్లి రేణుక, పడిగెల మానస, ఏఎంసీ చైర్మన్ ఎలుసాని మోహన్‌కుమార్, ఎస్సై వెంకటేశ్వర్లు, సింగిల్‌విండో చైర్మన్లు, సెస్ డైరెక్టర్లు, సర్పంచులు, ఎంపీటీసీలు, నిర్వాహకులు, మహిళలు పాల్గొన్నారు.

– సిరిసిల్లఅర్బన్/ఎల్లారెడ్డిపేట/ముస్తాబాద్/గంభీరావుపేట/కోనరావుపేట/వేములవాడరూరల్/తంగళ్లపల్లి/చందుర్తి/రుద్రంగి


ఎల్లారెడ్డిపేట: రాచర్లబొప్పాపూర్‌లో కుంకుమ పూజలు చేస్తున్న మహిళలు


సిరిసిల్లఅర్బన్: శ్రీగణేశ్ యూత్ ఆధ్వర్యంలో వేడుకలు


ఎల్లారెడ్డిపేట: రాచర్లగొల్లపల్లిలో మొక్కులు చెల్లించుకుంటున్న తోట ఆగయ్య


చందుర్తి: మల్యాలలో కుంకుమపూజ


రుద్రంగి: దర్శనం చేసుకుంటున్న డీసీసీ అధ్యక్షుడు ఆది శ్రీనివాస్


ముస్తాబాద్: పోతుగల్‌లో మైసమ్మ యూత్ ఆధ్వర్యంలో పూజలు


అన్నదానం కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న ఎంపీపీ మానస, ఎస్సై వెంకటేశ్వర్లు

చివరి మజిలీ యాతన

- విలీన గ్రామాల్లో కానరాని వైకుంఠధామాలు
- ఇబ్బందిపడుతున్న ప్రజలు
- ఇప్పటికీ ప్రారంభం కాని పనులు
- పట్టించుకోని పాలకులు

వేములవాడరూరల్: వేములవాడ మున్సిపాలిటీలో విలీనమైన గ్రామాల్లో వైకుంఠధామాలు లేక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతి గ్రామంలో వైకుంఠధామాలు, పల్లె ప్రకృతి వనాలు తప్పకుండా ఏర్పాటు చేయాలని ప్రత్యేకంగా నిధులు కేటాయించింది. వీటిని దాదాపు అన్ని గ్రామాల్లో నిర్మాణాలు కూడా పూర్తి చేశారు. కానీ గ్రామ పంచాయతీలుగా ఉన్న అయ్యోరుపల్లి, శాత్రాజుపల్లి, కోనాయపల్లి, తిప్పాపూర్, నాంపల్లి గ్రామాలను వేములవాడ మున్సిపాలిటీలో విలీనం చేశారు. వేములవాడ పట్టణంలో మాత్రమే ఉన్న వైకుంఠధామం విలీనమైన గ్రామాల్లో మాత్రం నేటికీ ఎక్కడా ప్రారంభం కాలేదు.

1, 2 వార్డులు ఉన్న శాత్రాజుపల్లిలో రూ.20 లక్షలతో 2022 జూన్ 8న ప్రారంభించారు. ఇప్పటి వరకు ఇంకా పూర్తి కాలేదు. కోనాయపల్లి, అయ్యోరుపల్లి, నాంపల్లి, తిప్పాపూర్ వార్డుల్లో మాత్రం ఎలాంటి పురోగతి లేదు. ఈ నాలుగు వార్డుల్లో ఎవరైనా మృతి చెందితే ఆ ప్రాంత ప్రజలు ప్రైవేటు, సొంత స్థలాల్లో దహన సంస్కారాలు చేస్తున్నారు. ఇప్పటి వరకు ఎన్నిసార్లు మున్సిపల్ సమావేశాల్లో అధికారుల దృష్టికి తీసుకెళ్లినా పట్టించుకోవడం లేదని కౌన్సిలర్లు వాపోతున్నారు.

నాలుగు గ్రామాలు.. ఏడు వార్డులు

నాడు పంచాయతీలుగా ఉన్న నాలుగు గ్రామాలు ప్రస్తుతం విలీనంతో ఏడు వార్డులుగా ఏర్పడ్డాయి. మున్సిపాలిటీలో విలీనం సందర్భంగా ఆ ప్రాంత ప్రజాప్రతినిధులు తమ గ్రామాలను మున్సిపాలిటీలో విలీనం చేయవద్దని ఆందోళన చేపట్టారు. వేములవాడ పట్టణంతో పాటు మీ వార్డులు కూడా అభివృద్ధి చెందుతాయని అధికారులు, పాలకులు హామీలు ఇచ్చారు. కానీ గ్రామంలో ఎవరైనా చనిపోతే కనీసం దహన సంస్కారాలకు కూడా ఇప్పటి వరకు వైకుంఠధామాలు నిర్మించలేదు. ఇదేనా అభివృద్ధి అంటూ వార్డు ప్రజలు, గ్రామస్తులు ప్రస్తుత పాలకులను ప్రశ్నిస్తున్నారు.


శాత్రాజుపల్లిలో నిలిచిపోయిన శ్మశానవాటిక పనులు

15 నెలలుగా పూర్తికాని వైకుంఠధామం

వేములవాడ 1, 2 వార్డుల్లో నిర్మిస్తున్న వైకుంఠధామం గత 15 నెలలుగా పూర్తికావడం లేదు. రూ.20 లక్షలతో 2022 జూన్ 8న పనులు ప్రారంభించారు. ఇప్పటి వరకు 15 నెలలు పూర్తయినా ఎక్కడి పనులు అక్కడే ఉన్నాయి. ఈ వైకుంఠధామాన్ని పూర్తిచేయాలని జిల్లా అధికారులు చెప్పినప్పటికీ పనుల పురోగతి మాత్రం అంతంతే ఉంది.

స్థలాల కొరతే కారణం



నాలుగేళ్లుగా వైకుంఠధామం నిర్మించాలని అధికారుల దృష్టికి తీసుకెళ్లాం. ఈమధ్య రూ.8 లక్షలను కేటాయించారు. కానీ ఇప్పటి వరకు రెవెన్యూ అధికారులు స్థలాలను గుర్తించ లేదు.

– గడ్డమీది లావణ్య, 13వ వార్డు కౌన్సిలర్, వేములవాడ

పట్టించుకునే వారు లేరు



వేములవాడలో విలీనమైన మా గ్రామాన్ని మూడవ వార్డుగా గుర్తించారు. ఎవరైనా మృతి చెందితే సొంత స్థలాల్లో, లేకుంటే గంజివాగు దగ్గర దహనసంస్కారాలు చేస్తున్నారు.

– అంజయ్య, మాజీ సర్పంచ్, అయ్యోరుపల్లి

అన్ని వార్డులకు నిధులు



వేములవాడలో విలీనమైన గ్రామాల్లో ఏర్పడిన వార్డులకు ప్రత్యేక నిధులు కేటాయిస్తున్నాం. ఆ వార్డుల్లో శ్మశానవాటికలు నిర్మించేందుకు నాంపల్లి, కోనాయపల్లి, తిప్పాపూర్, శాత్రాజుపల్లి వార్డుల్లో నిధులు కేటాయించి వెంటనే నిర్మాణ పనులు చేపట్టేలా చర్యలు తీసుకుంటాం.

– రామతీర్థపు మాధవి, మున్సిపల్ చైర్‌పర్సన్, వేములవాడ

పనులు పూర్తి చేయాలి



రెండవ వార్డులో రూ.20 లక్షలతో నిర్మిస్తున్న వైకుంఠధామం గత 15 నెలలుగా ముందుకు సాగుతూనే ఉన్నది. అధికారులు త్వరగా పనులు పూర్తయ్యే విధంగా చర్యలు చేపట్టాలి.

– కొప్పెర సంతోష్‌రెడ్డి, 2వ వార్డు, శాత్రాజుపల్లి

సమాచారం

రేపు మండల సర్వసభ్య సమావేశం

తంగళ్లపల్లి: మండల ప్రజా పరిషత్ సమావేశం ఎంపీపీ పడిగెల మానస అధ్యక్షతన ఈ నెల 26న మంగళవారం ఉదయం 11 గంటలకు ఎంపీడీవో కార్యాలయ సమావేశ మందిరంలో నిర్వహించనున్నట్లు ఎంపీడీవో పి.లచ్చాలు ఒక ప్రకటన ద్వారా తెలిపారు. మండలంలోని ఎంపీటీసీలు, సర్పంచులు, మండల స్థాయి అధికారులు అందరూ తప్పనిసరిగా హాజరుకావాలని కోరారు.

ఇద్దరిపై డ్రంకెన్ డ్రైవ్ కేసు


వాహన తనిఖీలు చేస్తున్న పోలీసులు

ఎల్లారెడ్డిపేట: మండలంలోని దుమాల శివారులోని ప్రధాన రహదారిపై ఆదివారం వాహన తనిఖీలో మద్యం తాగి వాహనాలు నడుపుతున్న ఇద్దరిపై డ్రంకెన్ డ్రైవ్ కేసు నమోదు చేసినట్లు ఎస్సై రమాకాంత్ తెలిపారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ మద్యం తాగి వాహనాలు నడిపితే జైలుకు వెళ్లడం ఖాయమని, ప్రతి వాహనదారుడు రోడ్డు భద్రత నియమాలు పాటించాలని అన్నారు. వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించి పరిమిత వేగంతో ప్రయణాలు చేయాలన్నారు. నంబర్ ప్లేట్ లేని వాహనాలను సీజ్ చేస్తామన్నారు. మైనర్లకు వాహనాలు ఇచ్చే తల్లిదండ్రులపై కేసులు నమోదు చేస్తామన్నారు. వాహనదారులు పెండింగ్ చలాన్లు చెల్లించి పోలీసులకు సహకరించాలన్నారు.

దళితులకిచ్చిన హామీలు నెరవేర్చాలి

- బీజేపీ ఆధ్వర్యంలో ధర్నా


ధర్నాలో పాల్గొన్న నాయకులు

సిరిసిల్ల: రాష్ట్ర ప్రభుత్వం దళితులకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలంటూ ఇల్లంతకుంట అంబేద్కర్ సర్కిల్‌లో బీజేపీ నాయకులు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా బీజేపీ దళిత మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుమ్మరి శంకర్, కేంద్ర సెన్సార్ బోర్డు సభ్యుడు దరువు ఎల్లన్న మాట్లాడుతూ దళితబంధు అమలు కోసం తెలంగాణ సీఎం కేసీఆర్ రూ.లక్షల కోట్లు అయినా ఖర్చు చేస్తామని చెప్పి, ఇప్పుడు ఎందుకు చేయడం లేదన్నారు. ఎన్నికల సమయం కాబట్టి దళితుల ఓట్లు పొందేందుకు సీఎం కేసీఆర్ దళితబంధు పేరుతో దళితులను మాయ చేస్తున్నారన్నారు. దళిత ప్రజలపై ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే దళితుల సంక్షేమం కోసం ఏం చేశారో చెప్పాలన్నారు. పేదలకు కాకుండా బీఆర్ఎస్ నాయకులు తమ మద్దతుదారులకు, బీఆర్ఎస్ కార్యకర్తలకు మాత్రమే లబ్ధి చేకూరేలా అవకతవకలకు పాల్పడుతున్నారన్నారు. రాష్ట్రవ్యాప్తంగా దళితబంధును ఏకకాలంలో అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఇళ్లులేని నిరుపేద దళితులకు డబుల్ బెడ్రూం ఇళ్లు కట్టించాలన్నారు. కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర నాయకులు సొల్లు అజయ్‌వర్మ, బీజేపీ మండల అధ్యక్షుడు సంతోష్, నాయకులు పాల్గొన్నారు.

రైతులకు అందుబాటులో ఉండి సేవలందిస్తా

- ఎల్లారెడ్డిపేట ఏఎంసీ చైర్మన్ ఎలుసాని మోహన్‌కుమార్


మోహన్‌కుమార్‌ను సన్మానిస్తున్న రెడ్డి సంఘం సభ్యులు

ఎల్లారెడ్డిపేట: రైతులకు అందుబాటులో ఉండి వారి సంక్షేమమే లక్ష్యంగా పని చేస్తానని ఏఎంసీ చైర్మన్ ఎలుసాని మోహన్‌కుమార్ అన్నారు. మండలంలోని నారాయణపూర్‌లో రెడ్డి సంఘం సభ్యులు ఆదివారం ఆయనను ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతుల సహకారంతో మార్కెట్ కమిటీని అభివృద్ధి చేస్తామన్నారు. రైతులు పండించిన ధాన్యాన్ని కొనుగోలు చేసి వారికి మద్దతు ధర కల్పిస్తామన్నారు. రైతాంగం ఎదుర్కొంటున్న సమస్యలను మంత్రి కేటీఆర్ సహకారంతో పరిష్కరిస్తామన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ నిమ్మ లక్ష్మి, సంఘం ప్రతినిధులు నిమ్మ మల్లారెడ్డి, మోతే నర్సింహారెడ్డి, మోతే సుధాకర్‌రెడ్డి, మోతే మధుసూదన్‌రెడ్డి, నిమ్మ బుచ్చిరెడ్డి, పర్శరాంరెడ్డి, నారాయణరెడ్డి, శంకర్‌రెడ్డి, లక్ష్మారెడ్డి పాల్గొన్నారు.

గెలుపే లక్ష్యంగా పనిచేయాలి


మాట్లాడుతున్న ఉరడి ప్రవీణ్

వేములవాడఅర్బన్: బీఆర్ఎస్ అభ్యర్థి గెలుపే లక్ష్యంగా పనిచేయాలని ఆ పార్టీ మండల అధ్యక్షుడు ఊరడి ప్రవీణ్ అన్నారు. వేములవాడ మండలం సంకెపల్లి గ్రామంలో ఆదివారం నిర్వహించిన పార్టీ ముఖ్య నాయకుల, కార్యకర్తల సమావేశంలో మాట్లాడారు. కార్యక్రమంలో బుర్ర సురేందర్, సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు ఉరడి రాంరెడ్డి, మాజీ సర్పంచ్ చింతపల్లి వేణుగోపాలరావు, మాజీ ఎంపీటీసీ ప్రమీల వీరేందర్ పాల్గొన్నారు.

బోరు మోటర్ ప్రారంభం


బోరు మోటర్‌ను ప్రారంభిస్తున్న ఎంపీపీ భూల

వీర్నపల్లి: మండలంలోని భూక్య తండా గ్రామ పంచాయతీ పరిధిలో ఎంపీపీ నిధులు నుంచి రూ.80 వేలతో ఎంపీపీ మాలోత్ భూల, జెడ్పీటీసీ గుగులోత్ కళావతి, స్థానిక ఎంపీటీసీ మల్లారపు అరుణ్ కుమార్‌తో కలసి ఆదివారం బోరు మోటర్ ప్రారంభించారు. అనంతరం బానోతు అశోక్‌కు రూ.లక్ష 25 వేల సీఎంఆర్ఎఫ్ పంపిణీ చేశారు. కార్యక్రమంలో సెస్ డైరెక్టర్ మాడుగుల మల్లేశం, సర్పంచ్ భారతి, దినాకర్, మార్కెట్ కమిటీ వైస్‌చైర్మన్ భూక్య తులసీరాం, రమేశ్, మండల మహిళ అధ్యక్షురాలు గుగులోత్ కళ, శ్రీరామ్ పాల్గొన్నారు.

'దరువు ఎల్లన్న నోరు అదుపులో పెట్టుకోవాలి'


మాట్లాడుతున్న సంజీవ్

సిరిసిల్ల: మానకొండూర్ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ చేస్తున్న అభివృద్ధిని చూసి ఓర్వలేక బీజేపీ నేత దరువు ఎల్లన్న నోటికి ఏది పడితే అది మాట్లాడుతున్నారని ఇల్లంతకుంట ఏఎంసీ చైర్మన్ మామిడి సంజీవ్ అన్నారు. మండల కేంద్రంలో దళిత సంఘాల నాయకులతో కలిసి ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మండలంలోని జవారిపేట, గాలిపల్లి, వంతడుపుల, రేపాక గ్రామాల్లో దళితులకు మూడెకరాల భూమి ఇవ్వడం జరిగిందని, కేశన్నపల్లి గ్రామంలోని దళితులందరికీ దళితబంధు పథకం ద్వారా రూ.10 లక్షల సాయం చేయడం జరిగిందన్నారు. అర్హులైన వారందరికి డబుల్ బెడ్రూం ఇళ్లు ఇస్తున్నామని, ఇంటి స్థలం ఉన్న వాళ్ళకు రూ.3 లక్షల సాయం చేస్తున్నామన్నారు. కార్యక్రమంలో దళిత సంఘాల నాయకులు ర్యాగటి రమేశ్, సావనపెల్లి అనీల్, రాజారాం, పసుల బాలరాజు, రమేష్, పోచమల్లు, రమేష్, జనార్దన్, కుమార్, తిరుపతి, నాగరాజు, ముత్యం, నాగరాజు, ప్రశాంత్, రాజలింగం పాల్గొన్నారు.

కార్యవర్గం

బోయినపల్లి దుర్గాదేవీ ఉత్సవ కమిటీ

బోయినపల్లి: మండల కేంద్రమైన బోయినపల్లి దేవి ఉత్సవ కమిటీ కార్యవర్గాన్ని ఆదివారం ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా మాడిశెట్టి శ్రీనివాస్, ప్రధానకార్యదర్శిగా చొదరి శ్రీధర్, ఉపాధ్యక్షుడిగా దూస శ్రీకాంత్, సంయుక్త కార్యదర్శిగా వాసాల శ్రీనివాస్, కార్యవర్గసభ్యులుగా శ్రీపతి జనార్దన్, వాసాల సాయికిరణ్, మాడిశెట్టి పురుషోత్తం, నల్లగొండ అనీల్, సామల రాజశేఖర్, సలహాదారులుగా పట్నం ప్రసాద్, దూస రామాంజనేయులు, దూస వెంకటస్వామి, మాడిశెట్టి రామదాసు, గుంటి శంకర్, బిల్ల శంకర్, సాంస్కృతిక కార్యదర్శులుగా శ్రీపతి చంద్రమౌళి, గడీల రవీందర్ ఎన్నికయ్యారు.

బీఆర్ఎస్ పార్టీలో చేరిక

వేములవాడరూరల్: వేములవాడ మున్సిపల్ పరిధిలోని 13వార్డు కోనాయపల్లి, రూరల్ మండలంలోని ఫాజుల్‌నగర్ గ్రామం నుంచి పలువురు బీఆర్ఎస్‌లో ఆదివారం చేరారు. బీఆర్ఎస్ అభ్యర్థి చల్మెడ లక్ష్మీనర్సింహారావు వారికి పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు. సర్పంచ్ వేణు, మాజీ ఏఎంసీ చైర్మన్ హన్మాండ్లు, కౌన్సిలర్ విజయ్, మాజీ సర్పంచ్ అంజయ్య పాల్గొన్నారు.

అర్హులైన దివ్యాంగులకు డబుల్ బెడ్రూం ఇళ్లు ఇవ్వాలి


సమావేశంలో పాల్గొన్న సభ్యులు

సిరిసిల్లటౌన్: అర్హులైన దివ్యాంగులకు డబుల్ బెడ్రూం ఇళ్లు ఇవ్వాలని జిల్లా దివ్యాంగుల సంక్షేమ సంఘం తీర్మానించింది. సిరిసిల్ల పట్టణంలోని సత్యసాయి సేవా మందిరంలో సంక్షేమ సంఘం సభ్యుల సమావేశం ఆదివారం నిర్వహించి, పలు తీర్మానాలు చేశారు. అధ్యక్షుడు మంగళారపు రాజేందర్, ఉపాధ్యక్షుడు హరిప్రసాద్, గనస్తస్, సంధ్య, రవి, నరేశ్ పాల్గొన్నారు.